గంటలపంచాంగం

శ్రీ శార్వరినామ సం. చైత్ర శుద్ధ సప్తమీ: 1975 వ సం. ఏప్రిల్ 18 శుక్రవారం శుక్ర: శు. మ్ము 1 మీ: రా. 11.01, ఆర్ద్ర: ఉ. 8.02, వర్జ్యం: రా. 7.04 మొదలు 6.13 వరకు.

1975 వ సం. ఏప్రిల్ 19 శనివారం చి: శు. ఆష్ట మీ: రా. 9.14, పునర్వసు: ఉ. 7.18, వర్జ్యం: ప. 2.54 మొదలు 4.25 వరకు.

వివెంక ట కృష్ణప్రసాద్
సంపాదకుడు
(1938 — 1972)

ఆంధ్రపత్రిక

ఓరుమీయవి యొనరించిన
పరమవ ధ్యేయము తని మనంబునకును దా
నొరులకు వని సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములు కెల్లన్
(మహాభారతము)

శ్రీ రాక్షసినామ సం. చైత్ర శుద్ధ సప్తమీ: శుక్రవారం

శ్రీ రాధాకృష్ణన్‌గారు

శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్‌గారు భారతీయ తత్వశాస్త్ర సంప్రదాయాలను ఇంగ్లీషు ద్వారా పాశ్చాత్యులకు పరిచయం చేసి వారి ప్రశంసలని అందుకున్నారు. భారతీయుల గతానికి సంబంధించిన ఎంతో సమాచారాన్ని ఆధునిక కాలంలో పాశ్చాత్యులే అధికంగా సామాన్యులకి అందజేయటానికి వీలు కలిగించారు. వారితో సమానముగా కృషిచేసి ఎందరి కృతజ్ఞతలో బడసిన భారతీయులలో రాధాకృష్ణన్‌గారు ఒకరు. గొప్ప పండితులు, పెద్ద రాజకీయపు పదవులను అలంకరించడం పెద్ద రణంగా జరిగేది కాదు. ఏదో విశ్వ విద్యాలయాలలో అధ్యాపకులుగా పేరు సంపాదించుకున్న శ్రీ రాధాకృష్ణన్‌గారు తమ దేశం రాయబారిగా, ఉపరాష్ట్రపతిగా, చివరకు రాష్ట్రపతిగా సుప్రసిద్ధులయ్యారు. ఒక పేరు పొందిన మేధావి రాజకీయాలలో ఇంత ప్రముఖులు కావటానికి జవహర్‌లాల్ నెహ్రూ ప్రోత్సాహాము చాలావరకు కారణం అనవచ్చు. జవహర్‌లాల్ నెహ్రూ అంతరం సచ్చిన రాజకీయ పరిణామాలలో మేధావులకు కొన్నిసెద్ద పదవులని అలంకరించే అలవాటు తగ్గిపోయాయి. కింద కాలంగా శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్‌గారి ఆరోగ్యం అంత బాగాలేదు. ఆయన ఎనిభై ఎరేళ్ళ వయస్సులో అస్తమించారు. దేశం రాష్ట్రపతిగా ఉన్నకాలు పరణించినప్పుడు సంచలనం జరగక మానదు. రాజకీయాలలో ఆయన నహించిన పాత్రను గురించికన్నా. భారతీయ తత్వ సంప్రదాయాల వ్యాఖ్యల విషయంలో వాటిప్రచారం విషయంలో శ్రీ రాధాకృష్ణన్‌గారు సాధించిన దానినంతటిని గురించి ఆలోచించి చూడటానికి— ఇహోక విచారమైన సందర్భం. సర్వేపల్లి రాధాకృష్ణన్ పరణంవల్ల నష్టపోయిన వారం దరికీ, ఇతరుల హృదయపూర్వక మైన సానుభూతి ఉంటుంది.

శ్రీ ఖండూభాయ్ దేశాయ్‌గారు

స్వాతంత్ర్యోద్యమంలో ముందిగి పోయినవారిలో ప్రత్యేకంగా కార్మిక నాయకులుగా పేరు పొందిన వారు కొద్దిమంది మాత్రమే. గాంధి మహాత్ముడే భారతదేశంలో కార్మిక కోద్యమాలకి పునాదులు వేశారని ఎందరో చరిత్రకారుల సమ్మతం. గాంధేయుడుగా శ్రీ ఖండూభాయ్ దేశాయ్‌గారు మహాత్ముడి అడుగు జాడలలోనే నడుచుకుంటూ గొప్ప కార్మిక నాయకులుగా సుప్రసిద్ధులయ్యారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకి ఆయన రెండు పెద్ద ఉద్యమాల సందర్భంలో నిగ్రహంతో, సామరస్యంతో ప్రవర్తించిన గవర్నర్‌గా పరిచయములు. శ్రీ ఖండూభాయ్‌గారు ఇటీవలే రాజకీయాల నుంచి విరమించుకుని రమ్య స్వస్థలమైన అహ్మదాబాద్‌లో శేషజీవితాన్ని గడపడానికి వెళ్ళిపోయారు. ఎక్కుపై కాలం విశ్రాంతి లేకుండానే ఆరూప రాలధర్మం చెందారు. వారి అప్పుడు అందరికీ హృదయపూర్వక సానుభూతి ఉంటుంది.

పంచమ స్కంధము
135
శుంభ నిశుంభుల విజృంభణ

పాంచజన్యం మిందా! పురాతన బాలంతో పోటాపోటీతో వినిమ్మున్న శంభనిశుంభు ల్ను దైత్యుల్ధర్లను, భువనేశికి బాల సఖు లభయంకరనయుర కీర్తి తుస్తారంభించారు. ఆన్ని పేచాయిల్ని పూర్తిగా పరిష్కరించి ఆ రాక్షసులు మరి కొంత కాలానికి పెట్టిపోగులేకుండానే! అయినా వారితోటలో పడినేపథ్య పర్వతమును హోర తపస్సారంభించి పీడన కమలాయుడు నారిమున్నట్లతో సాక్షాత్కరించారు. శుంభనిశుంభులపై కాలూరు తున్న ఉపేర కృపతో ఆర్ద్రమయిన నిశ్చయంతో ఎరి మేదయినా వేయికోపలిసినది అన్నగహించారు.

శుంభనిశుంభు లాండి పుంఖశరీరులు లయి "పిశాచులోనివ్వలేని మరిబలిరిపిల్ల గాని మాకెన్నడూ వృత్తి లేదుంచనిట్టుగా బలం కల్పించవలసినది"అని అలి మీతు లయి దేవికులపై వేడుకున్నారు. ఆ చిరాయుల్ము ధోరణి మెచ్చట్టి ఆ వేలుపుల నెన్న తోసేసి ఆడిగిడి "దైత్య వర్యు లారా!నిన్నియిను వానికి చావుప్రది అవశ్యం కావు! ఛదిశాఖ వేరొక వరమేదయినా అర్థించవలసినది"అని ఆడేశించారు.

వారంతట రవంతసేపు ఏర్యాలోచించి "దేవా! అయితే అంగవుల్ల నే గాని, నేరెశ్వరిన్నంయినా వృతిరాకుండనిట్టుగా వరమునుయవలసినది"అని తిరిగి ప్రతిమాలు కున్నారు. ఆటుపంటి మహిళ ఎదురుకుడి మమ్ము అప్పటిమాట ఆలోచించుకోగల మని గర్వోన్నతులై ప్రగల్భాలాడించారు. విధాత వారి మదోన్మత్త మనుంచి లోపం నివ్వుకుని మరునిమేషంలోనే ఆ వరం ప్రసాదించి అంతర్హితుడయినాడు.

బ్రహ్మదేవునివల్ల ఆ సహోపాటిలుపులు ఆతరువాత ఏరాలంఘించి భృగుమహర్షిని పుంహేతుముగా ఎన్నుకును లలిని కమిక విధాల పూజలనరించి గౌరవించారు. ఆటు పిమ్మట ఒ ముహూర్తంలో శుంభుడు యుధానిధిగా పట్టాపిక్తుడయి, సర్వశ్రీంపి సుంభై సమాగమలయినాడు. తమ్ముడు నిశుంభుడు ఆతనికి అన్ని వేళలలోను చేదోడు వాదోడుగా వుండి, మహామాత్యు డుగా వ్యవహరించాడు. నీరధీరులయిన చండుడు, ముండుడు వారికి సేనాపతు లయినారు. మరి కొన్నాళ్ళలోనే ధూమ్ర లోచనుడు, రక్తబీజుడు అన్న ఘోరరాక్షస లిరువురు రెండు ఆక్షవుహిణుల వాహినులలో నొక్కొక్కరిని తన పరివారకులుగా నియమించి పాతాళలోకంలోనుండి వెలువడి శుంభనిశుం భుల కిరువురికి ఆజ్ఞానువర్తులయి అం చులయినారు.

వారిలో చక్షుబీజుడు నులలోకి భయం కరుడు! సరాసరిలో దని ఆకరం నయినా మించి ఉన్నవిలువొక్కుడు నెల వీనుల వినింతలోడే, దని చుండి మేమేలుగా రాక్షస సేనలుయిలని కాత్రువులపైకి బడి నిశ్చ యంగా చిర్మూలిస్తున్నారు. అందువల్లనే వానికి రక్తబీజుడన్న పేరొక నామధేయం మేల్పడింది. ఇంత ఉక్కుపుంకుక్కనంటే రక్కుములవేసలు చతురంగ బలాలతో దన్నుల లయినపుడె ఆ శుంభునికి నమ్మినంటయిపై కొలుములున్నారు. ఆ రాక్షసాధిపతి వారి కందరికి అధీశ్వరుడయి తనదనుజ రాజ్య పరిపాలనం నిరాటంకంగా కొనసాగించాడు.

ఆ సమయంతో నిశుంభుడొకానాడు ఆపారవాహినీ సహితుడయి ఆమరాధిపతి మీదికే దండెత్తిపోయి, ప్రచండ సంగ రంతో ఆ సర్వశ్రేష్ఠుడే గజుగుజ పజీం చాడు. దేవేంద్రుడా ప్రళయ భయంకర విజృంభణం గమనించి దుర్భాగ్యంతో వాని వెదుక్కొని వజ్రాయుధంతో మిత భీత మూర్ఛావేశం కల్పించాడు. అతని నేమ లోని రాక్షసయోధులు కొందరది గమనించి ఆజేయునిగా మెచ్చిచ్చి పారిపోయి శుంభునివా ద్యార్తి నివేదించారు. ఆవీరుడది చెనిని మదిసంతోషి లోకశోక్యిన కొడెత్తాయువశె కప్పుమనిలేగి బుసకొట్టి మరి కొంత బల గంతో దిరికి తరలి పోయి తమిత దెయ్యాడు. దేవేంద్రుడు మరి తీక్ష్ణ ధాటి కోర్వలేక ఆయువరులతో కలసి పారి పోయిన పిమ్మట స్వర్గరాజ్యం సమస్తము శుంభుని పొమ్మేలయినది! ఆ రక్కసులలేడు ప్రమక్రమంగా జేంబిం ఆష్టదిక్పతిపాల బులనండరిని జయించి ముల్లోకాలు స్వాధీనం చేసుకుని ఇంతటి లోకవిరకారుడిని సహాతోనవిష వ్రతి'లన్న ఘన ప్రశంసలంద కున్నాడు!

శుంభునియధేచ్ఛావిహారము

ఆటుమ్మీట అందకత్తెలతో మిన్ను ముంబు అచ్చరలతో కలిసి నందనవనంలో పూదీగెల పొదరిండ్లలో అడ్డమికనేమాత్రము లేక యథేచ్ఛగా విహరిస్తూ ఆనందించాడు. ఘుమఘుమలాడుతున్న పారిశాతాది కల్పవృక్షాల సుమాలతో చక్కగా అలంకరించుని అప్పుడం తనివి తీరగా ఆస్వాదించి వెచ్చగా చల్లగా మని జాలువారుచున్న వేడివేడి వస్తిటి ధారలతో విస్న వించుకున్నాడు.

ఆచార్య దేవా! ప్రపంచంలో నీ కొరుక వడని దేది లేనేలేదు! అట్టి నీకు మా పాటులను గురించి వేరుగా విన్నవించుకో బలసివుడమే ఉన్నది? ఒక చక్కని ఉపాయ మిదుగుంగా ఆలోచించి, మమ్ముల నీ హైరాబాదులనుండి ఇనుముకరించరాదా? పంత్రతంత్రాల ప్రభావం లోకోత్తరం గదా! వానిలో అభిచార హోమం సర్వ శ్రేష్ఠం, మదరాని నిర్మూలించరాదా? ఆయా భూములన్ని ఒకపింని మా భోగ గాన్యాలు తలిగి మీ కుట్రగోంచవలసినది ప్రార్థియిపడుతున్నాము. ఇకనంబా జాలి పలిని మమ్ము బహుగహించవలసినది.

సుకాచార్యుడా బిడికోలు దని అల్పుల వన్న చ్ఞని పలుకులలో హితబోధచేం చాడు.

అమరప్రభువులారా! మీ ప్రార్థన నా కెంతయినా అచ్చెరువు కలిగిస్తున్నది! పుంత్రతంత్రాదులన్ని ఆ దైవానుగ్రహం వల్లనే ఫలిస్తున్నవి? ఆ పుంత్రతంత్రా దులన్నింటికీ అధీశ్వరులైన ఫలితాలు రజించవేయుస్తున్నపుడు మీరేకదా అట్టి మీరే పడలారి ఇక్కట్టుల పాలపుతున్న వారు ఆని మరి స్వతంత్రంగా ఫలిచిన గలవా? ఆరిగాక కానున్నది కాక మానున్నదు వానికి ప్రతి క్రియ లేమి ఉన్నవి? ఆయినా ఏమయిందరను ఏదో విధంగా ప్రయ త్నించి తీరవలసిందే! సర్వము ఆ దైవా ధీనమే అని పెద్దలు కొందరనతిచ్చినా, మరికొందరు పురుష ప్రయత్నంవల్లనే సర్వము సమకూరు తున్నదని వాక్కిి వక్కాణిస్తున్నారు. ఇంత కొందరు దైవ పురుష ప్రయత్నాల వమాన, సహకారం వల్లనే కార్యాన్ని ఫలిన్తున్నవని వివరిస్తు న్నారు. ఇందువల్ల మనమిక మనుష్యమా త్రావేదనమేమని కాని, పురుష ప్రయత్న సాధ్య మే అని కాని ఆలోచించి మన ప్రయ త్నాలన్ని మనమవశ్యము కొనసాగించి తీర వలసినదే!

ఇంకొక్క ముఖ్య విషయం మనవిమ్పు దాలోచించవలసి ఉన్నది. మహిషాసురుని సంహరించిన పిదప కృపాస్వరూపిణి ఆ జగన్మాత తనుగహించిన అభయప్రదా నమునకే తరుణంలో జ్ఞప్తికి రాలేదా? ఒక్క మారు మనసారా తలుచుకున్నంతలోనే తప్పక ఆదుకుని కాపాడగలనని అభయం ప్రసా దించినదిగదా! ఆ దేవి భుజాడమ మీవు ఎద్కిరిపై నివసిస్తున్నది. వేరొకరూపు మురో ఆ రోక్షేత్రాల సర్వదా లచ్చుగుపే వినాజిల్లరయున్నదని వేనాలించి ఉన్నాను. లోకోపల మాయా జీవ పరుషంలో ఆ జగన్మాత సతి విసీలసులయి విసుతించిన ఎడల మన ఘోరాపదల్ని తప్పక లోగి పోగలవు" మరి ఆడసింక శ్రీముమే ఆచ్చటికి చేరుకోవలసినది.

[సశేషం]

యావత్ప్రపంచం మన్నించిన దార్శనికుడు మేధావి, రాజనీతిజ్ఞుడు డాక్టర్ రాధాకృష్ణన్

మద్రాసు, ఏప్రిల్ 17: "మానవుడు భౌతికంగా సాధించిన విజయాలు, అతడు నిర్మించిన లేదా విధ్వంసం చేసిన సామ్రాజ్యాలు మానవీయ చరిత్రలోని మహత్తర వాస్తవాలు కావు. సత్యాన్ని, మంచితనాన్ని అన్వేషిస్తూ తన తరాలుగా ఆతడి జత్మ కెరగడమే ఈ మహత్తర వాస్తవం".

తాత్వికుడయిన రాజనీతిజ్ఞుడు, సాహిత్య వేత్త, పండితుడు, మానవతావాది, ఆదిర్శ వాది అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మహాత్మాగాంధిని గురించి వ్రాసిన వ్యాసంలో ఈ వాక్యాలు వ్రాశారు. ఆ సత్య న్వేషణ, మంచితనం కోసం అన్వేషణే ఆయన జీవితంలో నిండుగా కలిసి పోయాయి.

గుర్తింపు పొందడం అప్పుడే విజయా నికి బుజువు అనుకుంటే, ఆయన జీవిత మంతా విజయ పరంపరే. దేశాధీశులు, మతాధిపతులు ఆయనను గౌరవించారు. ప్రపంచంలోని ముఖ్య విద్యాలయాలు అన్ని ఆయన నుంచి విషయాలు వినడానికి పరస్పరం పోటీ పడ్డాయి.

స్వదేశంలో ఆయన అత్యున్నత అధి కార స్థానాన్ని అధిష్ఠించారు. అత్యున్నత పురస్కారం అయిన "భారత రత్న"ను పొందారు.

1963 జనవరిలో వాషింగ్టన్‌లో అధ్యక్షుడు కెన్నెడితో మాట్లాడుతూ "భారతీయులను మనం అదుపు చెయ్యబోము. వాటిపట్ల మన భావాలను మాత్రమే అదుపు చేసుకోగలం" అని డాక్టర్ రాధా కృష్ణన్ అన్నారు. ఆయన ఆసు టిని తండ్రి దానిని పాటించారు.

పదపులను ఆయన చాలా తేలికగా తీసుకునేవారు. చిందరవందరగా నుండే బట్టలను దులిపేసే తెల్లటి తుపాగా, నుసితిమయిన మనుషులు, కళ్ళల్లో సర్వవేళలా వింటలాడిస్తూ కొంతెతనం, లాఘవమా మయుక్తోషం

కుటుంబ్యా విషయం 2

రాజా! నేను కోరిన దెయ్యాన నరే నా వేరుతాన్ని బొక్కి వక్కాణించాడు. ఇప్పుడా ప్రతిజ్ఞను రువ్వుతున్నాన్ను. భయంకరమయిన రక్తబీజుడు ఇప్పుడు ఇంద్రజిత్తు!

యుద్ధభూమిలో ఇంద్రజిత్తు ఎదురుపడితే మాత్రం పుంచయ" అని లయన పడేవాడే అనేవారు. బారతీయ సాంప్రదాయకు ఆయన తాత్వికమైన పునాదిని వేశారనవచ్చు.

డాక్టర్ రాధాకృష్ణన్ చేసిన ప్రసంగా లలో అత్యధిక భాగం గ్రంథ రూపంలో ప్రచురించబడ్డాయి. ఆయన గ్రంథాలు ఆయన పాండిత్యానికి, సునిశిత దృక్పథానికి నిదర్శనాలుగా నిలుస్తాయి.

ఆయన జ్ఞాపకశక్తి అద్భుతమైనది. ఒక్కసారి చదివిన విషయాలను కూడా ఆయన తిరిగి చెప్పేవారు. తాను అభిమానంగా చేసిన ప్రసంగాన్ని ఆ తర్వాత వివేకులు కోరితే మొదటిది తిరిగి చెప్పేవారు.

నిజమైన హిందుత్వకు పుంచే విశాల దృక్పథంతో ఆయన అన్ని మతాల ఉద్దేశ్యాన్ని బయటకెళ్ళారు. క్రైస్తవ విద్యార్థుల్లో చదువుకున్న డాక్టర్ రాధాకృష్ణన్‌కు, ఆక్కడి రాధాకరన్నాలకు ఆనుభవాలవల్ల, మిన్న వయస్కులోనే పరిపక్వత తత్వ స్వారూప్యం పట్టుకున్నది. 1888 సెప్టెంబరు 5వ తేదీన తిరు త్తణిలో, బ్రాహ్మణ కుటుంబంలో రాధా కృష్ణన్ జన్మించారు. 8 సంవత్సరాలవరు స్కూలో ఆయనకు ఒక జర్మన్ మిషన్ స్కూల్‌లో ఆయన తలిపించడులు చేర్పిం చారు. అక్కడ ఆయన సంవత్సరాలు చదువు కున్నవరువాత ఆయన వెల్లూరులోని కళా శాలలో చదువుకున్నారు. ఆ తర్వాత మద్రాసు వచ్చి క్రిస్టియన్ కాలేజీలో చేరారు.

క్రైస్తవ మిషనరీలు హిందూమతాన్ని గురించి చేసే నిజ్యం విల్ల మదుము గాయపడగా, హిందూమతంలో "సజీవ మైనదేమిటో, చనిపోయిన దేమిటో తెలుసు కోవడానికి" తాను హిందూ మతాన్ని అధ్యయనం చేశామని ఆయన తన ఆత్మ కథలంటి "నా సత్యాన్వేషణ" అన్న గ్రంథంలో పేర్కొన్నారు.

"ఇండియన్ ఫిలాసఫీ" పేరిట ఆయన వ్రాసిన గ్రంథం అద్వితీయమైనదిగా ప్రసిద్ధిపొందింది.

1931 జూన్‌లో ఆయనకు అయిదవ కార్తి రాజా వైట్‌హౌస్ యిచ్చారు. 1933లో గౌతమబుద్ధుడ్ని గురించి ఆయన బ్రిటిష్ అకాడమీలో చేసిన ప్రసంగం కారణంగా, ఆయన అకాడమీ సభ్యత్వానికి ఎన్నుకో బడ్డారు. 1962లో తిరిగి ఎన్నుకో బడ్డారు.

యునెస్కోలో భారత ప్రతినిధివర్గానికి ఆయన నాయకుడుగా పనిచేశారు. 1949లో లయుసు సోవియట్ యూనియన్‌కు రాయ బారిగా జవహర్‌లాల్ నెహ్రూ నియమించారు. ఆయన తమ నియామక పత్రాలను స్వయంగా స్టాలిన్‌కు సమర్పించడం అపూర్వ గౌరవం.

1952 ఏప్రిల్‌లో తమ పదవిని వదలి మస్కోవెళ్ళినపుడు స్టాలిన్ ఆయనను కలుసు కున్నారు. ఆయను స్టాలిన్ బుజంతట్టి మాట్లాడారు. ఆయన మాస్కోలో వున్ని కాలంలోనే భారత్—సోవియట్ మైత్రికి బీజాలు పడ్డాయి.

మాస్కోనుంచి తిరిగి వచ్చాక ఆయన ఉపరాష్ట్రపతి అయ్యారు. ఆయన మంత్రు లను, సభ్యులనుకూడా సమాన దృష్టితోనే చూసేవారు. ఒకసారి గోపాలస్వామి అయ్యం గార్, భూపేష్‌గుప్తా మధ్య మార్క్సిస్టు సిద్ధాంతాల గురించి ప్రారంభమైన వాగ్వాదం తారస్థాయికి చేరుకోగా ఆయన యిద్దర్నీ కూర్చోమని సైగచేసి, "మార్క్సిస్ట్ పరి భాషలో చెప్పాలంటే యిరువురూ అజ్ఞానంలో కొట్టుకుపుతున్నారు"అంటూ చురక లంటించారు.

ఉపనిషత్తులను గురించి, బ్రాహ్మణసూత్రా లను గురించి, మత విశ్వాసం గురించి ఆయన గ్రంథాలు వ్రాశాయి. 1962 లో ఆయన రాష్ట్రపతి అయ్యారు.

విద్యుత్తు ఆయనకుగుర్తుకు ఉపాధ్యా యుడుమ్ము శ్రద్ధగా వింటారు. ఆయన జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగాపాటిం చటం అందుకే.

ఇతరుల వాదాన్ని చనకు అత్యంత ప్రియ మనుసైన విశ్వనూను పెద్దాల్యానికి ఉత్తమమైన ఆయన పరిగణించేవారు.

"రాజు, నాయకులు కాలిబ్రంలో కలిసి పోయినా, టాగోర్ మనలను సమ్మో హితులను చేస్తూనే వుంటారు. ఆయన మాయవాలి జీవితాన్ని మధురతరం చేశారు. నాగరికుస్వాయిని పెంచారు". అని ఆయన ఒకప్పుడు రవీంద్రనాథ్‌టాగోర్ గురించి వ్రాశారు.

డాక్టర్ రాధాకృష్ణన్ పట్టుమాడా ఆ వ్యాఖ్య అక్షరాల పర్తిస్తుంది.

పంచాంగము

18-4-1975 శుక్రవారం
శక సం. 1897 చైత్ర మాసం 28

★ మేషం: వ్యాపారంలో సాటివారి పోటీ తగ్గుతుంది. రాజకీయ వ్యవహారాలు బాగుం టాయి. ప్రయోజనం గల సంభాషణలను జరుపుతారు.

★ వృషభం: ఆర్థిక సమస్యలు బాగుం టాయి. ప్రయోజనం గల సంభాషణలను జరుపుతారు.

★ మిథునం: మీ కార్యక్రమాలు నిరాటంకంగా సాగిపోతాయి. నూతన వ్యవ హారాలు లాభిస్తాయి.

★ కర్కాటకం: సాహిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది. చికాకులు చుట్టుకు తాయి. ఆరోగ్యం బాగుండదు.

★ సింహం: రావలసినడబ్బు సమయానికి అందుతుంది. సాహిత్య కళారంగాల్లో మీ కృషి ప్రశంసనీయం.

★ కన్య: ఆధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. దైవకార్యాలు చేపడతారు.

★ తుల: వృత్తి వ్యాపారాలు లాభదాయ కంగా ఉంటాయి. నూతన విషయాలు తెలుసుకొంటారు.

★ వృశ్చికం: ఉద్యోగంలో మెప్పుకురాని కార్యభారాన్ని వహిస్తారు. అనవసరమైన వ్యయం జరుగుతుంది.

★ ధనుస్సు: ప్రయోజనంగల పరిచ యాలు చేరుతాయి. నూతన వ్యవహా రాలు లాభిస్తాయి.

★ మకరం: రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగు తుంది. ప్రణ్యకార్యాలుచేస్తారు. ప్రయాణాలు వాయిదా పడతాయి.

★ కుంభం: వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహ కరంగా ఉంటాయి. సాహిత్య వ్యవహా రాలు లాభిస్తాయి.

★ మీనం: ఉద్యోగంలో గౌరవం లభి స్తుంది. బంధువులకు సహాయం చేస్తారు. దైవకార్యాలు చేపడతారు.

– మ హే మ్

మాడూరిసమస్య

రెగడిమద్దికుంట సమస్య

మా వూరి జనాభా దాదాపు 5000. కరెంటు దీపాలు వీధులలో ఉన్నాయిదాని అని వెలుగపు.

సయ్యద్ యూసుఫ్ (కేర్ రూరల్ (టీచరు) రెగడి మద్దికుంట పోస్టు, వయా సుల్తానాబాద్, పెద్దపల్లి తాలూకా, కరీంనగర్ జిల్లా, 505185.

ఒకరే...

నూపూరి ప్రథమిక బడిలో 60 మంది చదువుకుంటున్నారు కాని టీచరు ఒకరే ఉన్నారు.

బి. విశ్వనాధనాయుడు, మోటుకుంపల్లి, పి. కొత్తకోట పోస్టు, చిత్తూరు జిల్లా.

భీమడోలు కారత

భీమడోలు జనాభా పదిహేనువేలదాకా ఉంటుంది. మూకు కాలేజి లేదు. బస్సాండు కూడా లేదు.

కె. యస్. ఆర్. కె. వరమహంస, భీమడోలు, ఏర్కా, ఏలూరు తాలూకా, పశ్చిమగోదావరి జిల్లా.

—:o:—

తెలుగు మహాసభలలో పై డిపాటికి సన్మానం

(నంధ్యభ్యుదయ ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 17: ప్రముఖ జాతీయుడని శ్రీ పైడిపాటి సుబ్బరామశాస్త్రిని విశ్వ ప్రపంచ తెలుగు మహాసభలలో ముఖ్య మంత్రి సన్మానం చేశారు. వన్మానానికి పూర్వం వారు లవించిన "త్రిలింగదేశమునకే నోయి"అను గీతాన్ని శ్రీమతి జి. సుధా గానం చేశారు. డా. జి. వి. సుబ్రహ్మణ్యశాస్త్రి పరిచయం చేయగా, తమిళనాటి సుబ్రహ్మణ్యభారతిఎట్లో, అంధ్రప్రదేశ్‌కు సుబ్బ రామశాస్త్రి అట్లని ప్రశంసించారు.

రచనా నటుడు!

పినిశెట్టి పేరును ఎరుగని వారుండరు. అనేక నాటకాలు రాశారు. ఎన్నో నాటి కలను రచించారు. మరెన్నో చిత్రాలకు కథలు నిచ్చారు. ఇంకెన్నో చిత్రాలకు మాట లను సమకూర్చారు.

తాజాగా నాటక రచయితేకాక నటుడు కూడా. మదరాసులు వచ్చింది నటుడు అవు దామని. విధి వీరిని వేరే మార్గాన్ని పట్టించింది.

విఖ్యాత చిత్రనిర్మాత ఎల్. వి. ప్రసాద్‌గారి పట్ల శ్రీకాంత్ వేశారు. "నిత్యకళ్యాణం— పచ్చతోరణం"చిత్రానికి దర్శకత్వం ఏపిం చారు.

ప్రస్తుతం "పిచ్చోడి పెళ్ళి"చిత్రంతో ఒక ప్రధాన్యత పున్న పాత్రను పోషించారు. ఆ పాత్రలో కనిపిస్తున్న లూ గెడ్డం మనిషి పినిశెట్టి. శ్రీ చిత్రానికి కథకుడు మాటలర్త కూడా వీరే.

సంక్షిప్త వార్తలు

వెల్దుర్తి

వెల్దుర్తి గ్రామపౌరులు దూర్వరు దివి రంగనాధాచార్యులవారి పష్టిపూర్తి ఉత్సవ సన్మానం జరిపారు. ఆరువేల రూపాయల విధిని సమర్పించారు.

గుంబూరు వి. ఏ. కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. ఎ. జోక్ అధ్యక్షత వహించారు. సన్మానపత్రం, సూతన వస్త్రాలు విధి సమర్పించారు. డాక్టరును పూలతోగించారు.

శీయుతులు జంధ్యాల పాతయ్యశాస్త్రి, నారాయణభట్ల కృష్ణమూర్తిశాస్త్రి ఉపన్యసించారు. శ్రీ గోరి వెంకట్రామ శర్మ పరిచయ వాక్యాలు పలికారు. సన్మాన సంఘాధ్యక్షులు శ్రీ లంకా సుబ్బినారా యణ స్వాగతం చెప్పి సన్మాన విధి సమర్పిం చారు.

శ్రీ జంధ్యాల సీతారామశాస్త్రి సన్మాన సంచికను ఆవిష్కరించారు.

డాక్టరు డి. ఆర్. ధంగనాధాచారి ఉచిరకీర్తిని సమాధానం చెప్పారు. కవులను పండితులను సత్కరించారు. విద్యార్థులకు జరిపిన పోటీలలో గెలుపొందినవారికి శ్రీ జాలకంటి నాగిరెడ్డి బహుమతులు అందచేశారు. శ్రీ జంధ్యాల వెంకటప్పయ్య శాస్త్రి వందన సమర్పణ చేశారు.

మోటూరు

గుడివాడ పంచాయితీ సమితిలోని మోటూరు గ్రామంలో విశాల సహకార పరపతి సంఘ రైతుమిత్ర ఉప్పుడు బియ్యం తయారు చేయు పథకమునకు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ మార్కెటింగు కెడరేషన్, హైదరాబాద్ అధ్యక్షులు, యం. ఎల్. ఏ. శ్రీ వి. జగపతిరావు శంకుస్థాపన చేశారు. ఆ సందర్భముగా జరిగిన సభకు ఎం. ఎల్. సి. శ్రీ ఘంటా కృష్ణ మూర్తి అధ్యక్షత వహించారు. ఆ ఉప్పుడు బియ్యం తయారు చేయు పథ కమును ధర్తీ ఎస్. పీ. డి. సి. వారు మంజూరు చేశారు. మూడులక్షలు ఖర్చుతో ఆసులు జరిపే ఆ పథకమునకు, ఆ సొసైటీ రు 75,000 భరించవలసి ఉంటుంది. ఆ ఉత్సవంలో పలువురు లధికార, అధికార ప్రముఖులు పాల్గొ న్నారు.

చింతలపూడి

పశ్చిమ గోదావరి జిల్లా చింతల పూడి తాలూకా టీచర్సు గిల్డు వార్షిక సమా వేశం చింతల పూడి పారిశోన్నత పాఠశాలలో జరిగింది. ఈ శ్రేణి వారిని కార్యనిర్వాహ కులుగా ఏకగ్రీవముగా ఎన్నుకొన్నారు. శ్రీ ఎన్. టి. పి. వెంకటాచార్యులు అధ్యక్షులు శ్రీ ఎన్. రామచంద్రరావు, ఉపాధ్యక్షులు శ్రీ కె. చంద్రశేఖరరెడ్డి ప్రధాన కార్యదర్శి శ్రీ వి. మధుసూదనరావు, సంయుక్త కార్య దర్శి.

విసుకొండ

విసుకొండ లొయరీక్లర్కుకు యీ దినుస కార్యవర్గం ఎన్నికయింది.

శ్రీ వి. పరిపూర్ణాయుడు ఉపాధ్యక్షులు. శ్రీ పి. సుబ్బారావు, శ్రీ వి. జగన్నాధరావు ఏసిస్టాంట్లు, శ్రీ డి. వి. ఏ. వి. ది. విశ్వ నాథ్ కార్యదర్శి, శ్రీ మాదం సుబ్బారావు సంయుక్త కార్యదర్శి. శ్రీ జె. శ్రీరామ మూర్తి కోశాధికారి.

కొత్తరం

1974—75 సంవత్సరమునకు కృష్ణా జిల్లాలో ఉత్తమ పంచాయితీగా కపుదరం గ్రామ పంచాయితీ ఎన్నికకాబడింది. మంచి బడివసతుల కొరకు గ్రామ పంచాయితీ చేసిన కృషి, గ్రామ ప్రజల సహకారము, గ్రామ పంచాయితీ కార్యనిరణ కమిటీలు, యువజు సంఘాలు, మహిళామండలి కృషిలతో ఉత్తమ పంచాయితీగా ఎన్నికైనందుజు పంచాయితీ ప్రభుత్వము, పెద్దలను, ఎం పికతో తొద్దుట అధికారులను పంచా యితీ సర్పంచ్ శ్రీ బొద్దా సాంబ్యరరావు అభినందిస్తున్నారు.

సత్రిం ధర్మకర్తలు

పేద్దాపురంలో శ్రీ రాజీ వత్సవాయి బుచ్చి సీతయ్యమ్మగారి సత్రంకు ఈ దిగువ వారు ధర్మకర్తలుగా నియమితులయినారు.

శీయుతులు వల్లా రామారావు, తాడ్డారి వీరభద్రరావు, పాకలపర్తి సత్తిరాజు, కోగంటి వెంకట్రాపు, కొందపల్లి తిరుపతయ్య, అనంట జగన్నాధరావు ధర్మకర్తలు సత్తిరాజు, శ్రీ వల్లారామారావు ధర్మ కర్తల సంఘం అధ్యక్షులుగా ఎన్నుకున్నారు

ఖండూభాయ్ దేశాయ్ మృతికి సంతాపాలు

(1 వ పేజీ తరువాయి)

సందేశం పంపుతూ, "ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడైన శ్రీ ఖండూభాయ్‌దేశాయ్ మరణించడంతో ట్రేడ్‌యూనియన్ ఉద్యమం నిర్మాతలలో ఒకరిని, గాంధేయ మార్గంలో ఆహ్మదాబాద్‌లో కార్మికోద్యమ నిర్మాణంలో ఆయన చేసిన ఆటుంటిలనేని చిరస్మరణీయమై వైవది అన్నారు.

ముఖ్యమంత్రి జోహార్లు

హైదరాబాద్, ఏప్రిల్ 17: ఆంధ్ర ప్రదేశ్ మాజీ గవర్నర్ శ్రీ ఖండూభాయ్ దేశాయ్ మృతి పట్ల, రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు తమ దిగ్భ్రాంతిని, ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

ఖండూభాయ్‌దేశాయ్ కుమారుడు శ్రీ యశ్వంతభాయ్‌దేశాయ్‌కి ముఖ్యమంత్రి పంపిన సందేశం ఏపుతూ, ఆంధ్రప్రదేశ్ గొప్ప మిత్రుని, మార్గదర్శకుని కోల్పోయిందని పేర్కొన్నారు. శ్రీ దేశాయ్ కొడుకు సభ్య లను అయిన ఆయన సానుభూతిని వ్యక్తం చేశారు.

గుజరాత్ గవర్నర్ సంతాపం

అహ్మదాబాద్, ఏప్రిల్ 17: గుజరాత్ గవర్నర్ శ్రీ కె. కె. విశ్వనాథన్ ఒక సంతాప ప్రకటన చేస్తూ